# బ్యూటీఫుల్ పీపుల్

డాక్టర్ ఎన్.వి.రామరాజు

కథ

*ఆ రోజు ఉదయం నుంచి ఆకాశం మేఘావృతమై ఉంది. నేను, నా స్నేహితుడు మురళి కలిసి మేట్నీ సినిమా కెళ్ళాం. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న సినిమా అది. ఎన్ని రోజులాడుతుందో తెలీదు. అందుకే వచ్చినరోజే వెళ్ళాం! మా స్నేహితుడికి అడవులన్నా, జంతువులన్నా విపరీతమైన ప్రేమ. ఒక విధంగా వాడి బలవంతం మీదే నేను ఆ సినిమాకెళ్ళాను. ఆ సినిమా పేరు 'బ్యూటీఫుల్ పీపుల్'. అంటే ఇదేదో మిస్‌వరల్డ్, మిస్‌యూనివర్స్ లాంటి అందాల పోటీలున్న సినిమా అనుకుంటే మీరు 'రాంగ్ వెబ్‌సైట్'లోనికెళ్లినట్టే! అదొక జంతుప్రపంచం. ఆఫ్రికా ఖండంలోని అడవుల్లో నివసించే జంతువుల గూర్చి తీసిన సినిమా అది.*

మంచి మనుష్యులకు ఏ మాత్రం తీసిపోని జంతువులు, బాహ్య సౌందర్యానికి కాకుండా అంతఃసౌందర్యానికి ముగ్దుడై దానికి 'బ్యూటీఫుల్ పీపుల్' అని పేరెట్టుకున్నారు. ఆ సినిమా డైరెక్టరు.. 'జామీ యువ్స్'. ఆ సినిమా అప్పట్లో గొప్ప సంచలనం రేకెత్తించింది. దాన్ని ప్రపంచవ్యాప్తంగా విపరీతంగా చూశారు.

సినిమా అయిపోయి బయటికొచ్చాం. ఆకాశం దట్టంగా మబ్బులు పట్టి ఉంది. ఇప్పుడో ఇంకొంచెం సేపటికో కుంభవృష్టి కురిసేలా ఉంది. మేము గేటు దాటేలోపే మొదలయింది వాన. బస్టాపు చేరుకునేలోపే సగం తడిసిపోయాం.

అప్పటికే బస్టాపు జనంతో నిండిపోయి ఉంది. ప్రపంచవ్యాప్తంగా ఎన్ని మార్పులొచ్చినా జంతువుల జీవన విధానంలో మార్పురాకపోవడం, అవి ప్రకృతి నిర్దేశించిన సూత్రాలపైనే జీవనం సాగించడంపై కొందరు అప్పుడే చూసొచ్చిన సినిమా గురించి చర్చిస్తున్నారు.


ఇప్పుడు కురుస్తున్నది ఋతుపవనాల వలన కురుస్తున్నదా? బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి వలనా? లేక మేఘమథనం వలన కురుస్తున్న వానా? అని కొందరు డిష్కస్ చేసుకుంటున్నారు.

పక్కనున్న మురికికాలువలోని నీటికి వర్షం నీరు తోడై ప్రవాహవేగం పెరిగింది. దానిలో కాగితాలు, ప్లాస్టిక్ సంచులు, గడ్డి, చెత్త కలిసి కొట్టుకుపోతున్నాయి. ఆ ప్రవాహాన్ని చూస్తూ నిల్చున్నాను నేను.

ఇంతలో కాలువకు అవతలవైపు ఒడ్డు నుంచి మురికికాలువ నీటిలో ఈదుతూ నే నిల్చున్న చోటుకొచ్చిందో ఎలుక. పరిసరాలన్నీ పరికించి చూసి తిరిగి కాలువకు ఆ వైపునున్న తన కలుగు దగ్గర కెళ్ళింది. మాంసం ముద్దలా గోధుమరంగులో ఉన్న ఎలుక పిల్లను నోటితో కరచి పట్టుకుని కాలువ ఈదుతూ నాదగ్గరకొచ్చి నా ముందు ఖాళీ జాగాలో ఆ పిల్లనుంచింది. తిరిగి కాలువ ఒడ్డుకెళ్ళి ఇంకో పిల్లను తెచ్చింది. అలా నాలుగు సార్లు తిరిగి నాలుగు పిల్లల్ని తెచ్చింది. అవి కొంచెం కదులుతున్నాయి. అవి ఆ కిందటి రాత్రో, ఆరోజు ఉదయమో పుట్టి ఉంటాయి. కదులుతూ దూరంగా వెళ్ళిన వాటిని దగ్గరకు చేర్చింది. బస్టాపునిండా జనం ఉన్నా దానికి భయం లేనట్టుంది. తననేమి చేసిన ఫర్వాలేదు, తన పిల్లలు మాత్రం క్షేమంగా ఉంటే చాలన్నట్టున్నాయి దాని చూపులు. అటు ఇటు కదులుతున్న పిల్లల్ని మరలా తన దగ్గరకు, తన కాళ్ళ మధ్యకు చేర్చింది. అవి తమ బుజ్జినోళ్ళు తెరిచి ఆ ఎలుక దగ్గర పాలు తాగుతున్నాయి. బస్టాపులో మాటలు ఒక్కసారిగా ఆగిపోయాయి. ఎలుక దాని పిల్లల వంక కన్నార్పకుండా చూస్తున్నారు జనం. జోరున వాన కురుస్తూనే ఉంది.

కొందరు తల్లి ప్రేమ గురించి పొగుడుతుంటే, ఇంకొందరు ఆ ఎలుక చేసిన సాహసాన్ని పొగుడుతున్నారు. మరికొందరు మనుషుల్లో కొరవడిన ప్రేమల్ని తెగుడుతున్నారు. ఒకరిద్దరు ఆ ఎలుక ధైర్యాన్ని పొగుడుతూ టి.వి. ఛానెల్ వారికెవరికైనా ఫోన్ చేద్దామంటున్నారు.

వర్షం తగ్గుముఖం పట్టింది. కొంతసేపటికి ఆటోల్లో, బస్సుల్లో



వారివారి గమ్యస్థానాలకెళ్ళిపోయారు అక్కడున్న జనం.

ఒక మంచి సినిమా చూశామన్న ఆనందం కన్నా స్వచ్ఛమైన తల్లి ప్రేమతో పాటు ఒక 'బ్యూటీఫుల్ పీపుల్'ని చూశానన్న ఉద్వేగంతో ఆ రాత్రి నాకు సరిగ్గా నిద్రపట్టలేదు.

** ** **

ఆ రోజు ఏదో పండగ. పేషెంట్లు ఎక్కువగాలేరు. రాత్రి నిద్ర లేమితో కళ్ళు మండుతున్నాయి. చివరి పేషెంటును చూసి లేవబోతుండగా, 'స్నేహ' స్వచ్ఛంద సేవా సంస్థ కార్యకర్తలు కొందరు నాగదిలోనికొచ్చారు. "తల్లి పాల వారోత్సవాలు' చేస్తు న్నాం సార్,

సాయంత్రం టౌన్‌హాల్లో మీటింగుంది. మీరు తప్పక రావాలి, సందేశం కూడా ఇవ్వాలి. వక్తల్లో మొదటి పేరు మీదే!" అని చెప్పి కొన్ని కరపత్రాలిచ్చి వెళ్ళిపోయారు.

తల్లి పాల విశిష్టత గురించి-డబ్బా పాలు, పోత పాలు వలన కలిగే అనర్థాల గురించి చక్కగా వివరించారు ఆ కరపత్రంలో. చివరిగా అమ్మ ప్రేమ గురించి ఎవరిదో చక్కటి కవిత కూడా ఉంది.

గర్భం ధరించగానే అమ్మాయో, అబ్బాయో స్కానింగు ద్వారా తెలుసుకుని అమ్మాయి అయితే ఎబార్షన్ చేయించుకునే తల్లులు, పుట్టిన పసికందుల్ని ఆర్థిక ఇబ్బందుల్తో అమ్ముకునే తల్లి దండ్రులు, పుట్టింది ఆడపిల్లయితే పెంచి, చదివించి, కట్నకానుక లిచ్చి పెళ్ళి చెయ్యలేమనే భయంతో నోట్లో వడ్లగింజలేసి చంపే తల్లులున్న దేశం మనది. తల్లి పాల గొప్పదనం గూర్చి చెప్పడా నికి వారోత్సవాలు, పక్షోత్సవాలు చెయ్యడంలో తప్పు లేదనిపిం చింది నాకు. సాయంత్రం మీటింగుకు తప్పక వెళ్ళాలి. అయితే అమ్మ గురించి, అమ్మ పాల గురించి ఏమి చెప్పాలో ఇంకా ఆలోచించుకోలేదు.


మధ్యాహ్నం ఇంటికొచ్చి లంచ్ చేసి కొంచెంసేపు కునుకు తీద్దా మని పడుకున్నాను. ఎంతసేపు పడుకున్నానో తెలీదు..కర్ణకఠోరమైన శబ్దాలకు మెలుకువ వచ్చింది. ఎప్పుడూ ప్రశాంతంగా ఉండే మా కాలనీలో ఏమీటో గోలనుకుంటూ లేచి....


కిటికీ దగ్గరకెళ్ళి చూశాను.

మా ఇంటి పక్కనున్న రోడ్డుకు ఆవైపునున్న గుజరాతీ వారి ఇంటి ముందు కొన్ని పందులు చేరి గుర్గరిస్తూ ఆ ఇంటికున్న ఇనుప గేటు ముందు రచ్చరచ్చ చేసున్నాయి. చిన్నవి పెద్దవి కలిసి ఇరవైపైనే ఉంటాయి. వాటి గోలకు చుట్టుపక్కలున్న ఇళ్ళలోని జనం బయటి కొచ్చి చూస్తున్నారు. కొందరు ఆకతాయి పిల్లలు దూరం నుంచి వాటి మీదకు రాళ్ళు విసురుతున్నారు. అవి రాళ్ళ దెబ్బలను లెక్కచేయటం లేదు. నేను కేకేసేసరికి పిల్లలు పారిపోయారు.

వాటిలో పెద్దగా ఉండి చుక్కతోకతో ఉన్న పంది ఒకటి ముట్టితో

గర్భం ధరించగానే అమ్మాయో, అబ్బాయో స్కానింగు ద్వారా తెలుసుకుని అమ్మాయి అయితే ఎబార్షన్ చేయించుకునే తల్లు లు, పుట్టిన పసికందుల్ని ఆర్థిక ఇబ్బందుల్తో అమ్ముకునే తల్లి దండ్రులు, పుట్టింది ఆడపిల్లయితే పెంచి, చదివించి, కట్నకానుక లిచ్చి పెళ్ళి చెయ్యలేమనే భయంతో నోట్లో వడ్లగింజలేసి చంపే తల్లులున్న దేశం మనది. తల్లి పాల గొప్పదనం గూర్చి చెప్పడానికి వారోత్సవాలు, పక్షోత్సవాలు చెయ్యడంలో తప్పులేదనిపించింది నాకు. సాయంత్రం మీటింగుకు తప్పక వెళ్ళాలి. అయితే అమ్మ గురించి, అమ్మ పాల గురించి ఏమి చెప్పాలో ఇంకా ఆలోచించుకోలేదు.




గేటును పెకలించేయ్యాలన్నతంగా నెడుతుంది. మిగిలిన పందులు గుర్గరిస్తూ గేటు ముందు అటూ ఇటూ తిరుగుతున్నాయి. ఇదంతా గమనించిన ఇంటి యజమాని రెండో అంతస్తు నుంచి కిందకి దిగొచ్చింది.

గేటుకు నేలకు మధ్యన చిన్న ఖాళీ ఉంది. చిన్న పందిపిల్ల ఆ ఖాళీల్లోంచి ఎలాగో దూరి ఇంటిలోనికెళ్ళింది, తిరిగి బయటికొద్దామని తలదూర్చింది. తల వరకు పట్టింది కాని మిగిలిన దేహం బయటకు రావడం లేదు. దాని తలకు, మెడకు మధ్యలో గేటుంది. అటు లోనికెళ్ళలేక ఇటు బయటకు రాలేక అది భయంతో అరుస్తుంది.

ఎలాగైనా బయటపడాలన్న భయంతో శతవిధాల ప్రయత్నిస్తుంది. గోధుమరంగులో ఉన్న ఆ పందిపిల్ల లోన దాని అరుపులు, బయట దాని తల్లి చుక్కతోక పంది, మిగిలిన పందుల అరుపులతో వాతా వరణం రణగొణ ధ్వనిగా ఉంది. దానిని ఎలాగైనా బయటకు లాగా లని బయటనున్న పందులు శతవిధాల ప్రయత్నం చేస్తూ అరుస్తు న్నాయే కానీ చిన్న పందిని బయటకు తీయడం వాటివల్ల కావడం లేదు.

ఇంటి యజమానికి విషయం అర్థమైంది. పక్కనున్న చిన్న గేటు తీసి, గోధుమ రంగులో ఉన్న చిన్నపంది నడుము పట్టుకుని లోనికి లాగింది. చిన్నపంది తలను లోనికి లాక్కుని చిన్న గేటులో నుంచి పరుగెత్తుతూ బయటికొచ్చింది.

తన పిల్లలను తీసుకొని, ఇప్పటివరకు ఏమీ జరగనట్టు ముందు వీధిలోకొచ్చి, అక్కడున్న నిద్రగన్నేరు చెట్టుక్రింద మోరను నేల మీద పడేసి పడుకుంది చుక్కతోక పంది. గోధుమ రంగు పిల్లతో పాటు ఇంకొన్ని సలుగులు తల్లి రొమ్మును కరుచుకుని పాలు తాగుతు న్నాయి.

ఆ చుక్క పందిలో నిజమైన అమ్మను ఇంకో 'బ్యూటీఫుల్ పీపుల్'ని చూశాను. సాయంత్రం జరిగే మీటింగులో తల్లిపాల విశిష్టత గురించి మాట్లాడడానికి నాకు ఇంకొక అమ్మ కనిపించింది.